

సిద్దిపేట ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

# పురిటిగడ్డ పొలికేక

## జజ్జనకర జనం.. గులాబీ ప్రభంజనం

- సిద్దిపేటకు పోటెత్తిన గులాబీదండు
- గులాబీ జాతరను తలపించిన పట్టణం
- మార్మోగిన సభా ప్రాంగణం
- లక్ష పైచిలుకు జనం హాజరు
- ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్
- అలరించిన కళాబృందం ఆటపాట
- హుషారెత్తించిన మిట్టపల్లి సురేందర్ గానం
- మార్మోగిన గులాబీ జెండలమ్మ పాట
- సిద్దిపేట జోరున్నది కోల్.. హరీశ్ గెలుపు ఖాయమైనది కోల్
- నృత్యం చేసిన మంత్రి హరీశ్‌రావు.. బీఆర్ఎస్ శ్రేణులు
- కనకవ్వ రాకతో సభలో ఒక్కసారిగా జోష్

భూమిపుత్రుడి రాకతో సిద్దిపేట పులకించింది. తన ముద్దుబిడ్డ రావడంతో పట్టణానికి పండుగ వచ్చింది. మంగళవారం పట్టణంలో గులాబీ జాతర సాగింది. ఎటుచూసినా జనం..గులాబీ ప్రభంజనాన్ని తలపించింది. సిద్దిపేటలో మంగళవారం నిర్వహించిన ప్రజా ప్రగతి ఆశీర్వాద సభ విజయవంతమైంది. పల్లె, పట్నం అనే తేడాలేకుండా నియోజకవర్గ వ్యాప్తంగా లక్ష మందికి పైగానే జనం తరలివచ్చారు. లెక్కకు మించి జనం తరలిరావడంతో సభా ప్రాంగణం నిండిపోయింది. ఈలలు, కేరింతలతో హోరెత్తింది. జై కేసీఆర్, జై తెలంగాణ నినాదాలు మార్మోగాయి. సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని జనం ఆసక్తిగా విని చప్పట్లతో బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించారు. అంతకు ముందు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పట్టణంలో గులాబీ జెండాలు పట్టుకొని బైక్ ర్యాలీలు తీశారు. సభలో మిట్టపల్లి సురేందర్ ఆటపాట అలరించాయి. జానపద గాయని కనకవ్వ సందడి చేశారు. గులాబీ జెండాలమ్మ పాట మార్మోగింది.

–సిద్దిపేట ప్రతినిధి/సిద్దిపేట/సిద్దిపేట అర్బన్/రూరల్, అక్టోబర్ 17(నమస్తే తెలంగాణ)

### సిద్దిపేటనే నన్నింత వాడిని చేసింది..

'జననీ జన్మభూమిచ్చ.. స్వర్గాదపీ గరీయసీ.. ఈ మాట అన్నది సాక్షాత్తూ భగవంతుడైన శ్రీరామచంద్రుడు. జన్మభూమిని మించిన స్వర్గం లేదు.. స్వర్గం కంటే కూడా నాజన్మభూమి గొప్పది. సిద్దిపేట పేరు విన్నా, సిద్దిపేటకు వచ్చినా.. సిద్దిపేట గురించి ఆలోచన వచ్చినా నా మనసులో కలిగే భావన ఇది. ఈ సిద్దిపేట గడ్డ నన్ను సాధింది, నన్ను పెద్ద చేసింది, నాకు చదువు చెప్పింది, నాకు రాజకీయ జన్మనిచ్చింది, నన్ను నాయకుడిని చేసింది. తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యేంత ఎత్తుకు పెంచిన గడ్డ సిద్దిపేట అని గర్వంగా చెబుతున్నా'.

– సిద్దిపేటలో సభలో సీఎం కేసీఆర్


సిద్దిపేట ప్రజా ఆశీర్వాద సభలో నాగలి చూపుతున్న రైతు



### ఏ ఊరికి పోయినా మస్తు దోస్తులు..

సిద్దిపేట ప్రాంతంలో నాకు ఎంతోమంది ఆత్మీయ మిత్రులు ఉన్నారు. కొండంరాజుపల్లి మాదన్న, మా నవాబ్ సాబ్, నాకు డిపాజిక్ కట్టే తోర్నాల చంద్రారెడ్డి బావ. ఏ ఊరికి పోయినా వంద నుంచి రెండు వందల మంది పేర్లు పెట్టి పిలిచేంత అభిమానం కలిగిన గడ్డ ఈ సిద్దిపేట గడ్డ అని చెప్పడానికి నాకు గర్వంగా ఉంది.

–ముఖ్యమంత్రి కేసీఆర్



సిద్దిపేట ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన మంత్రి హరీశ్‌రావు

### అరడుగుల బుల్లెట్ హరీశ్..

కరీంనగర్ ఎంపీగా గెలిచిన నాడు ఢిల్లీకి పోయేందుకు సిద్దిపేటలో మీటింగ్ పెట్టి అందరమూ ఏడ్చినం. అనంతరం సిద్దిపేటకు ఆరడుగుల బుల్లెట్‌ను మీకు అప్పగించిన. బ్రహ్మాండంగా నేను ఊహించిన దానికంటే ఎన్నో రెట్లు హరీశ్‌రావు పనిచేసి మీ గౌరవాన్ని నిలబెట్టిండు. ఆయన స్థానంలో నేను ఉన్నా ఇంతగా పనులు చేయకపోతుంటిని. సిద్దిపేటకు అన్నీ సాధించిండు. ఒకటే తక్కువైంది, అది గాలిమోటర్. సిద్దిపేటను వజ్రపు తునకలా మారుస్తున్నడు హరీశ్.గత మెజార్టీని తిరగరాసేలా హరీశ్‌కు భారీ మెజార్టీ ఇవ్వాలి.

–ముఖ్యమంత్రి కేసీఆర్



గులాబీ జెండలే రామక్క పాట పాడిన బృందాన్ని సభకు పరిచయం చేస్తున్న గాయకుడు మిట్టపల్లి సురేందర్



సిద్దిపేట ప్రజా ఆశీర్వాద సభలో గాయకురాలు కనకవ్వతో ఆప్యాయంగా మంత్రి హరీశ్‌రావు


సిద్దిపేట ప్రజా ఆశీర్వాద సభకు జలపందిరి, నృత్యాలు చేస్తూ వస్తున్న ప్రజలు



ప్రజా ఆశీర్వాద సభకు బోనాలతో వస్తున్న సిద్దిపేట శాలివాహన కుమ్మరి సంఘం సభ్యులు



సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు కటౌట్లతో తరలివస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు





సిద్దిపేటలో ప్రజాఆశీర్వాద సభకు హాజరైన అశేష జనవాహిని